APTEL/25/A2844

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01   సంచిక : 43   క్రిష్ణా, శుక్రవారం 07 - 11 - 2025   పేజీలు : 4   వెల. 2 /-

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు
కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349

## మడక గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రమును ప్రారంభించిన కాగిత









పెడన,( క్రై%శీ% కౌంటర్) నవంబర్ 6 పెడన నియోజవర్గం పెడన మండలం మడక గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ...రైతును రాజును చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారని పెడన నియోజకవర్గహౌహౌఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.

పెడన మండల పరిధిలోని మడక రైతు సేవ కేంద్రం కార్యాలయంలో గురువారంహౌహౌస్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని, రైతులు తమ పంటను ప్రభుత్వానికే అమ్మాలని సూచించారు.రైతులు శ్రమించి పండించిన ప్రతి ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని తెలిపారు.

నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఆయన కోరారు.ప్రభుత్వం ప్రకటి

## లో-ఓల్టేజ్ సమస్య ఎక్కడైనా ఉంటే తక్షణమే పరిష్కరించాలి..

### ఏపీ సీ పీ డీ సి ఎల్ సర్కిల్ ఆఫీస్ సీఎండీ పి. పుల్లా రెడ్డి



ఎన్టీఆర్ జిల్లా,విజయవాడ,నవంబర్ 06(క్రైం కౌంటర్ డెస్క్):స్థానిక పీడబ్ల్యూడి గ్రౌండ్స్ వద్ద గల ఏపీసీపీడీసిఎల్ సర్కిల్ ఆఫీస్ సీఎండీ పి. పుల్లా రెడ్డి గురువారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్ఈ లు, ఈఈ లతో పీఎం సూర్య ఘర్, రెవెన్యూ కలెక్షన్స్, సైక్లోన్ డ్యామేజెస్, ఆర్డీఎస్ఎస్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ పి. పుల్లా రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ వసూళ్లను నూరు శాతం సాధించాలని ఆదేశించారు. అదేవిధంగా వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యమైన విద్యుత్తును అందిస్తూ ఎక్కడైనా 'లోఓల్టేజ్' సమస్య ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు.అంతేకాకుండా పీఎం సూర్య ఘర్ పథకానికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీపై అవగాహన కల్పించి, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక ఆదేశాలు ఇవ్వటం జరిగింది. సమీక్ష సమావేశం లో ఏపీసీపీడీసిఎల్ డైరెక్టర్లు మురళీ కృష్ణ యాదవ్, టీ వి ఎస్ ఎన్ మూర్తి, వెంకటేశ్వర్లు, సి. జి. ఎమ్ లు పాల్గొన్నారు.

## తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కాగిత











పెడన, క్రైమ్ కౌంటర్ న్యూస్ ,నవంబర్ 06 క్రిష్ణా : పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం చిన్న పాంద్రక గ్రామం రైస్ మిల్లు నుండి రామాపురం వరకు, నాలుగు రోడ్ల కూడలి నుండి ఇంతేరు వెళ్ళు రోడ్డు వరకు రు. 3,65,18,296 ఒ ఎన్ జిసి నిధులతో తారు రోడ్డు నిర్మించడానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ .

ఈ సందర్భంగా పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నాం రాబోయే నాలుగేళ్లలో పెడన నియోజకవర్గంని మరింత అభివృద్ధి చెయ్యడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశాం. ప్రజల ఆశయాలకు, అవసరాలకూ అనుగుణంగా ప్రణాళికను అమలు చేస్తూ, అభివృద్ధి చేయాలనె సంకల్పంతో పనిచేస్తున్నాం ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు..

## బట్ట మోహన్ రావు హైమావతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోటమూల విద్యార్థిని పరసా చాందిని మాక్ అసెంబ్లీలో స్థానం



పెడన, క్రైమ్ కౌంటర్ న్యూస్ ,నవంబర్ 06 క్రిష్ణా : రాష్ట్ర ప్రభుత్వం ద్వారా త్వరలో నిర్వహించబోతున్న మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గము నుండి ఒక విద్యార్థి ని ఎంపిక చేయడం కోసం ముందుగా వ్యాస రచన, క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది.భట్ట మోహనరావు హైమావతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పరసా చాందిని పెడన మండల స్థాయి లొ ప్రధమ స్థానం పొంది పెడన నియోజకవర్గస్థాయిలొ కూడా విజేత గా నిలిచి రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించే ఈ కార్యక్రమంలొ పాల్గొనే అవకాశం పొందిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతలపాటి నాగేశ్వరావు తెలిపారు. ఇంతటి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమంలో అవకాశం పొందిన పరసా చాందిని ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు అభినందించారు.

## కొందరు వ్యక్తుల చేసిన దౌర్జన్యం నుండి....

### న్యాయం చేయాలంటూ గుడివాడ ఆర్డీవో కు వినతిపత్రం అందించిన వృద్ధుడు

### నిరుపేద జీవనోపాధి నాశనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి... సిపిఎం నేతలు



గుడివాడ క్రైమ్ కౌంటర్ నవంబర్ 6 మూడు తరాలుగా జీవనోపాధి పొందుతున్న దుకాణాన్ని అర్ధరాత్రి ధ్వంసం చేయడంతో ఉపాధి కోల్పోయాం...బాధిత వృద్ధుడి కుటుంబ సభ్యులు 60 ఏళ్లుగా తమ కుటుంబం జీవనోపాధి పొందుతున్న దుకాణాన్ని కొందరు వ్యక్తులు అర్ధరాత్రి ధ్వంసం చేసి, విలువైన వస్తువులు దోచుకెళ్ళారని 55 ఏళ్ల వృద్ధుడు అబ్దుల్ వహీద్ ఆవేదన వ్యక్తం చేశారు. దుకాణంలో విలువైన కలప, పనిముట్లు చోరీ చేసిన వారిపై చర్యలు తీసుకొని, తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తూ గుడివాడ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం కు కుటుంబ సభ్యులతో కలిసి వహీద్ గురువారం వినతిపత్రం అందజేశారు. సంఘీభావంగా పాల్గొన్న సిపిఎం నాయకులు, మైనార్టీ పెద్దలు, నిరుపేద వహీద్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఆర్డిఓ కార్యాలయం ప్రాంగణంలో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ....గుడివాడ పురపాలక సంఘ కార్యాలయం సమీపం పూలే విగ్రహాల వద్ద గల చింతల కాలవ వెంబడి గల ఇరిగేషన్ భూమిలో బాద

## గూడూరు...టిడిపి ప్రమాద బీమా చెక్కు ఐదు లక్షలు అందజేసిన కాగిత



పెడన, క్రైమ్ కౌంటర్ న్యూస్ ,నవంబర్ 06 క్రిష్ణా : పెడన నియోజవర్గం,గూడూరు మండలం, ఆకుమర్రు గ్రామంలో ఇటీవల యాక్సిడెంట్లో మరణించిన బొల్లా రామ్మోహన్రావు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు మరియు క్రియాశీలక సభ్యత్వం ఉండడంతో ఇన్సూరెన్స్ ఐదు లక్షల రూపాయలు రావడంతో ఆ చెక్కును పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకుమర్రు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బొల్లా రామ్మోహన్రావు పార్టీకి చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో గూడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు గోపి నాగబాబు, మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు,బొల్లా రాజేష్, గంజాల కృష్ణమోహన్,మురల హరి, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వైద్య సేవలందించడమే లక్ష్యం

కర్నూలు హాస్పిటల్, నవంబరు 6 పేద రోగులకు వైద్య సేవలందించడమే లక్ష్యమని జీజీజీహెచ్ సూపరింటెం డెంట్ వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లాకు శిక్షణ కోసం వచ్చిన అఖిల భారత సర్వీసుల అధికారుల బృందం గురువారం ఉదయం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పర్యటించారు. శిక్షణ పొందుతున్న 15 మంది అధికారుల బృందం ఆస్పత్రిలోని సూపర్ స్పెషాలిటీ బ్లాక్, ఓపీ, ఐసీ కౌంటర్లలో సేవలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్యసేవలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి లభిస్తున్న కుటుంబ సంక్షేమ పథకాలు, వైద్య పరికరాలు, సదుపాయాల గురించి సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. విపరీతంగా రోగుల రద్దీ ఉన్న న్యూడయోగ్నస్టిక్ బ్లాక్, ఓపీ కౌంటర్లను పరిశీలించి రోగులతో మాట్లాడారు. అనంతరం కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లును కలిశారు. ఆసుపత్రి కార్యకలాపాలు, వైద్యసేవలు, ఆరోగ్య పథకాలపై బృందానికి సూపరింటెండెంట్ వివరించారు. ప్రతి రోజు 3వేల నుంచి 3,500 మంది రోగులు వస్తుంటారని తెలిపారు. ఈ సందర్భంగా భుజం నొప్పికి శస్త్రచికిత్స చేసుకున్న హర్యానాకు చెందిన ట్రైనీ ఐఏఎస్ డిపెంధర్ మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిని మరువలేనని సూపరింటెండెంట్ చికిత్స




చేయడంతోనే కోలుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అఖిల భారత సర్వీసుల అధికారులు, హాస్పిటల్ ఆర్ఎంవో డా. టీసీహెచ్ వెంకటరమణ, అడ్మినిస్ట్రేటర్ సింధూ సుబ్రహ్మణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంతేరు భూముల ఆక్రమణకు, సాగుకు సహకరించిన అధికారులను సస్పెండ్ చేయాలి

**సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్**
**శ్రీనివాస గౌడ్ నుండి స్టేట్మెంట్ కార్డు చేసిన ఏపీటీఎస్ అధికారులు**
**అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ విద్యుత్ శాఖ అధికారుల సస్పెండ్ షురూ...**





**ఉయ్యూరు,( క్రైమ్ కౌంటర్) నవంబర్ 6** జిల్లాలోని పెదన నియోజవర్గం కృత్తివెన్ను మండలం ఇంతేరు రెవిన్యూ గ్రామంలో విలేజ్ నెంబర్ (16) సర్వే నెంబర్ 94లో 3501 ఎకరాల మడ భూములు ఆక్రమణకు గురికావడానికి కారకులైన అధికారులను తక్షణం సస్పెండ్ చేయాలని యు ఎఫ్. ఆర్టిఐ రాష్ట్ర కో కన్వీనర్ జంపాన శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఇంతేరు మడభూములను కొందరు బడాబాబులు గత ప్రభుత్వ హాయంలో మంత్రి జోగి రమేష్ ప్రోత్సాహంతో ఆక్రమించి చెరువులను త్రవ్వారని దీనిపై లోకాయుక్త జస్టిస్ లక్ష్మారెడ్డి, ఉపలోకయుక్త జస్టిస్ప రజిని ,ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి
కే విజయానంద్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పంచాయతీ ఫారెస్ట్ భూములను బడా బాబులకు కట్టబెట్టడంలో స్థానిక మాజీశాసనసభ్యులు, మాజీ మంత్రి జోగి రమేష్ కు కోట్లాది రూపాయలు ముడుపులు ముట్టాయని అధికారులు సైతం మంత్రి ఒత్తిడికి లొంగిపోయారని పేర్కొన్నారు. చిన్నచిన్న రైతులు మడ అడవులను సాగు చేసుకుంటూ జీవిస్తున్నారని ఈ నేపథ్యంలో ఆయా భూములను పెద్ద పెద్ద రైతులకు కట్టబెట్టి సన్నకారు రైతులకు ఎకరాకు సుమారు ఎనిమిది వేలు లీజు ఇచ్చే విధంగా ఒప్పందం



కుదిరింది అన్నారు నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ శాఖ అధికారులు ఆయా చెరువులకు ట్రాన్స్ఫార్మర్లు నిర్మాణం చేసి విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేశారని వివరించారు విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయడానికి గ్రామ వి ఆర్ ఓ ధ్రువీకరణ పత్రం మంజూరు చేశారని తెలిపారు.

ఆయా అంశాలను రికార్డు పరంగా గతంలో ఏపీ టీఎస్ సిఐ దిరిశాల వెంకన్న చౌదరి ఎస్పై పి ముక్కంటి స్టేట్మెంట్ రికార్డ్ చేశారన్నారు గురువారం రెండోసారి ఏపీ టీఎస్ ఎస్పై స్థాయి అధికారి ఆర్ దాస్ స్టేట్మెంట్ నమోదు చేసుకోవడం జరిగిందని తెలిపారు అటవీ పర్యావరణ భూములను పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అనుమతులు మంజూరు చేశారు అన్నారు ఆయా శాఖల అధికారులపై జీవో ఎమ్మెస్ నెంబర్ 458 ప్రకారం శాశ్వతంగా విధుల నుండి తొలగించాలని శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి నియోజకవర్గ ఆర్టీఐ కో కన్వీనర్ , సాంబశివరావు, తోట్లవల్లూరు ఉయ్యూరు మండలాల కో కన్వీనర్లు సాకే రాములమ్మ, బొల్లా శివ పార్వతి పాల్గొన్నారు.

# బాలబాలికులకు ఉచిత ఉపకారణ నిద్ధరణ వైద్య శిబిరం










**మచిలీపట్నం,( క్రైమ్ కౌంటర్) నవంబర్ 6** మచిలీపట్నం పాండురంగ మున్సిపల్ హైస్కూల్ నందు ప్రత్యేక అవసరాలు గల బాల బాలికలకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది..

ఈ కార్యక్రమంలో పాల్గొన్న డివైఓ శేఖర్ సింగ్ మాట్లాడుతూ వైకల్యం అనేది మనిషి విజయాలకు అవరోధం కాదని తల్లిదండ్రులు వారి వెన్నంటే ఉండి వారికి నైతిక మద్దతు ఇస్తే వారు అన్నిట్లో ముందు ఉంటారని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న డైట్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న వైకల్యాలను గుర్తించి, వారికి అలవెన్సులు, స్కాలర్షిప్ లు, సహాయ ఉపకరణాలు ప్రభుత్వం ద్వారా వారికి అందించిన వారం అవుతామని తెలియజేశారు . సీఎం ఓ రమేష్ మాట్లాడుతూ పిల్లల వైకల్యాన్ని లోపంగా భావించరాదని వారిని అందరితో కలిసే విధంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అందరూ ముందుకు రావాలని తెలియజేశారు. పెదన ఎంఈఓ 1 సలోమి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం అనేక పథకాలు అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులని పిలుపునిచ్చారు. ఐ .ఈ కోఆర్డినేటర్ కళ్ళేపల్లి ఏడుకొండలు మాట్లాడుతూ “అన్నింటా ముందుందాం వైకల్యాన్ని జయిద్దాం “తల్లిదండ్రులు పిల్లలకు మనోధైర్యం కల్పించాలన్నారు. ఈ క్యాంపులో మచిలీపట్నం , పెదన నియజక వర్గాల నుండి సుమారుగా 130 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పెదన ఎంఈఓ 2 హరినాథ్ , వైద్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సహిత విద్య రిసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్..!



**ఎన్టీఆర్ జిల్లా,నవంబర్ 06(బ్యూరో చీఫ్ సల్మాన్):** వ్యవస్థలను గాడిలోపెట్టెందుకు ఆకస్మికంగా తనిఖీలు చేపడుతున్నారూ జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ గురువారం విజయవాడ, రామవరప్పాడులో రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ దుకాణం ద్వారా కార్డుదారులకు అందుతున్న సేవలు, సరుకులకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం రామవరప్పాడులో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కేంద్రం ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పౌష్టిక ఆహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్న తీరును పరిశీలించారు. చిన్నారుల మేధో వికాసానికి నిర్దేశించిన పాఠ్య ప్రణాళికను కచ్చితంగా అమలు చేసేలా, ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు సకాలంలో నాణ్యమైన సరుకులు అందించడం జరుగుతుందన్నారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతున్నట్లు వివరించారు.

# సొంత నిధులతో మట్టి రోడ్డు..

**సమాజం పట్ల బాధ్యతని చాటుకున్న ‘సిద్ధార్థ హై స్కూల్’ యాజమాన్యం..**







**ఎన్టీఆర్ జిల్లా,నందిగామ,నవంబర్ 06(క్రైం కౌంటర్ డేస్క్):** నేటి సమాజంలో ఎవరికీ ఏదైతే మనకు ఎందుకులే అనుకునే ఈ రోజుల్లో సమాజం పట్ల వారి బాధ్యతని చాటుకున్నారు నందిగామ పట్టణంలో సిద్ధార్థ హై స్కూల్ వారు. పాఠశాల ముందు ఉన్న రోడ్డు ఇటీవల వర్షాలకు గుంతల మాయమై నీరు నిలిచి ఉండగా అక్కడి నివాస ప్రజలకు మరియు విద్యార్థులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతుంటే అధికారుల దగ్గరికి వెళ్లి అడగగా ప్రయోజనం లేక సొంత నిధులతోనే మట్టి రోడ్డుని ఏర్పాటు చేశారు. దీనిపై ప్రిన్సిపల్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజలు, విద్యార్థులు, స్కూల్ బస్సులు వెళ్లడానికి చాలా ఇబ్బంది తలెత్తుతుంటే అందరూ చూస్తూ ఉండిపోయారు ఒక అడుగు ముందుకు మనమే చేద్దామని నిర్ణయం తీసుకోని మట్టి రోడ్డును ఏర్పాటు చేశాను. చుట్టుపక్కల నివాసవాసులు రాకపోకలకు పిల్లలు కు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే తన వంతు సహాయం చేశానని తెలిపారు. సమాజానికి దోహద పడుతున్న సిద్ధార్థ హై స్కూల్ యాజమాన్యానికి పలువురు అభినందనలు తెలిపారు.

# తొక్కిసలాటలో గాయపడినవారికి పరిహారం అందజేత

వజ్రపుకొత్తూరు, నవంబరు 6: కాశీబుగ్గ శ్రీవేంకటేశ్వరస్వామి (చిన్నతిరుపతి) ఆలయంలో ఇటీవల జరిగిన తొక్కిసటలో గాయపడిన వారికి మంజూరైన పరిహారాన్ని గురువారం తహసీల్దార్ సీతారామయ్య, టీడీపీ నాయకులు అందించారు. శివరాం పురం గ్రామానికి చెందిన దట్టి ఆదమ్మ, సీతాపురం గ్రామానికి చెందిన దుంప భార తిలకు ఒక్కొరికీ రూ.లక్ష చొప్పున్న చెక్కులను అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి సూరాడ మోహనరావు, కర్ని రమణ, మాజీ ఎంపీపీ గొరకల వసంతరావు, పీఏసీఎస్ చైర్మన్ కణితి సురేష్ తదితరులు పాల్గొన్నారు.టెక్కలి రూరల్: మండంలో గల బూరగాం పంచాయతీ రామేశ్వరం గ్రామానికి చెందిన ఏదూరి చిన్నమ్మి మృతి చెందగా పిన్నింటి సూరమ్మ, గౌరి గాయప డ్డారు. వీరికిపరిహారంగా ప్రభుత్వం రూ.లక్ష చొ ప్పున్న ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు బాధితులకు చెక్కలు అందజేశారు. కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ చెర్మన్ బగాది శేషగిరావు, టీడీపీ నాయకులు గణపతిరావు, దమయంతి, ప్రపాద్రెడ్డి, మాధవరావు.సంజీవ్, రూపవతి పాల్గొన్నారు.



# జిల్లా ఆశలు అడియాశలేనా?

**కొత్తగా పెద్దహరివాణం మండలం**
**స్పష్టత ఇచ్చిన మంత్రివర్గ ఉప సంఘం**
**ఏ మండలంలో ఏ గ్రామాలు?**
**ఢిల్లీలో పావులు కదుపుతున్న ఎమ్మెల్యే**




నిత్యం కరువుతో తల్లడిల్లుతున్న పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ‘ఆదోని జిల్లా’ ఏర్పాటే ఏకైక పరిష్కారం అని ఇక్కడి ప్రజలు నినదిస్తున్నారు. జిల్లా కావాలంటూ ఆదోని జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ప్రజలు రోడ్డెక్కారు. ప్రజలకు రాజకీయ మద్దతు లేకపోవడంతో ఆదోని జిల్లా డిమాండ్ కలగానే మిగిలిపోయిందని ప్రజా సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. 2022లో ఉమ్మడి కర్నూలు జిల్లా విభజన జరిగినప్పుడే ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం నియమించిన మంత్రివర్గ ఉపసంఘం, రెవెన్యూ శాఖ జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటుపై స్పష్టత ఇచ్చాయి. ఆదోని మండలంలోని పెద్దహరివాణాన్ని మండలంగా ఏర్పాటు చేయనున్నారు.

కర్నూలు, నవంబరు 6 : ఆదోని కేంద్రంగా కొత్తగా జిల్లా ఏర్పాటు చేయాలని, ఆదోని నియోజకవర్గాన్ని నాలుగు మండలాలుగా విభజించి ప్రజలకు పాలన సౌలభ్యం కల్పించాలని ఇక్కడి ప్రజలు ప్రధాన డిమాండ్. ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఇదే అంశంపై అసెంబ్లీలో గళమెత్తారు. ఆదోని జిల్లా ఏర్పాటు లేనట్లేనని ఉపసంఘం స్పష్టత ఇచ్చింది. కొత్తగా పెద్దహరివాణం మండలం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఎమ్మెల్యే పార్థసారథి ఢిల్లీ కేంద్రంగా పావులు కదుపుతున్నారు.

3 లో

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ..

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కు ప్రత్యేక ధన్యవాదలుతెలిపిన లబ్ధిదారులు..





**ఎన్టీఆర్ జిల్లా,నందిగామ,నవంబర్ 06(బ్యూరో చీఫ్ సల్మాన్):** సీఎం సహాయానిది చెక్కులను లబ్ధిదారులకు అందించరూ ఎమ్మెల్యే. గురువారం నందిగామ పట్టణం కాకాని నగర్‌లోని శాసనసభ్యురాలు కార్యాలయం లో గురువారం నాడు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మొత్తం 59 మంది లబ్ధిదారులకు రూ.31,83,832 విలువైన ఆర్థిక సహాయం చెక్కుల రూపంలో మంజూరైంది. కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమినేతలతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ మాట్లాడుతూ, “ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అవసరంలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి ద్వారా మద్దతు అందించడం ఎంతో సంతృప్తికరమైన విషయం” అని పేర్కొన్నారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మరియు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు,పార్టీ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆశలు అడియాశలేనా?

1953 అక్టోబరు 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత 1956 అక్టోబరు 31వరకు కర్నూలు రాజధానిగా కొనసాగింది. 1953నుంచి 12అసెంబ్లీ నియోజకవర్గాలు, 53 మండలాలతో అతిపెద్ద జిల్లాల్లో ఒకటిగా ఉండేది. 2009లో నియోజకవర్గాల పునర్విభజనతో 14 నియోజకవర్గాలుగా విస్తరించింది. 2022లో జిల్లాల పునర్విభజన కారణంగా కర్నూలు, కోడుమూడు, ఎమ్మిగనూరు, ఆదోని, మంత్రాలయం, ఆలూరు, పత్తికొండ, నియోజ కవర్గాలు పూర్తిగా, పాణ్యం నియోజకవర్గంలోని రెండు మండలాలు కలిపి 26 మండలా లతో ‘కర్నూలు జిల్లా’ మిగిలింది. నంద్యాల, ఆళ్లగడ్డ, శ్రీశైలం, బనగానపల్లె, నందికొట్కూరు, డోన్ నియోజకవర్గాలు, పాణ్యం నియోజకవర్గంలోని పాణ్యం, గడివేముల మండలాలు కలిపి 27మండలాలతో కొత్తగా నంద్యాల జిల్లా ఆవిర్భవించింది. ఆ సమయంలో ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది.

కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక..

వైసీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన జిల్లాల పునర్విభజన సమయంలో ఆదోని కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేయాలనే డిమాండ్ బలంగా వినిపించారు. ఆదోని జిల్లా సాధన సమితి పేరిట ఆందోళనలు చేశారు. పార్లమెంట్ నియోజకవర్గాల కేంద్రంగానే కొత్త జిల్లాలు నాడు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వడంతో ఆదోని జిల్లా ఆశలు అడియాశలయ్యాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత జిల్లాలు, డివిజన్లు పునర్ వ్యవస్థీకరణపై సీఎం చంద్రబాబు ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసింది. జిల్లాలు, డివిజన్లు, మండలాల ఏర్పాటుపై వచ్చిన ప్రతిపాదనలు, వినతులను మంత్రివర్గం స్వీకరించింది. ఆదోని జిల్లా సహా ఆదోని నియోజకవర్గం మొత్తం ఒకే మండలంగా ఉంది. ఆదోని, ఆదోని అర్బన్, పెద్దహరివాణం, పెద్దతుంబళం నాలుగు మండలాలుగా విభజించాలని ఎమ్మెల్యే పార్థసారథి మంత్రివర్గ ఉప సంఘానికి వినతిపత్రం ఇవ్వడంతో పాటుగా అసెంబ్లీలో గళమెత్తారు. ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం, పత్తికొండ నియోజకవర్గాలను కలుపుతూ ఆదోని కేంద్రంగా జిల్లా చేయాలనే డిమాండ్‌ను మంత్రివర్గం ఉపసంఘం పరిగణలోకి తీసుకోలేదని తెలుస్తున్నది.

ఆదోని జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో..ఆదోని జిల్లా సాధన సమితి ఆధ్యర్యంలో ప్రజా సంఘాలు గురువారం ఆందోళనకు సై అన్నాయి. పెద్దహరివాణంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు ఆది నారాయణరెడ్డి, మరికొందరిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రజా సంఘాలు తప్ప ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాజకీయ నాయకులు డిమాండ్ చేయకపోవడంతోనే ఆదోని జిల్లా ఏర్పాటు డిమాండ్ ఎండమావిగా మారిందనే ఆరోపణలు లేకపోలేదు. ఎమ్మెల్యే పార్థసారథి తాజాగా డిల్లీ కేంద్రంగా ఆదోని జిల్లా ఏర్పాటుకు పావులు కదుపుతున్నారు.నాలుగు కాదు.. రెండు మండలాలేఆదోని నియోజకవర్గంలో 46 రెవెన్యూ గ్రామాలు, 40 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 2011 గణాంకాల ప్రకారం 1.15 లక్షల జనాభా ఉంటే, ప్రస్తుతం 1.50 లక్షలకు పైగా చేరింది. నాలుగు మండలాల ఏర్పాటు ఆవశ్యకతపై పక్కా వివరాలు, అంకెలతో పాటు నివేదికలు ఇచ్చారు. ఈ ప్రతిపాదనను పట్టించుకోని మంత్రివర్గ ఉ పసంఘం కొత్తగా పెద్దహరివాణం మండలం ఏర్పాటుకు స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తుంది. ఆదోని నియోజకవర్గం ఆదోని, పెద్దహరివాణం రెండు మండలాలు అవుతాయి. ఏ మండలంలో ఏ గ్రామాలు చేరుస్తున్నారో స్పష్టత లేదు. నాలుగు మండలాలు కాకపోయినా ఆదోని, పెద్దహరివాణం, పెద్దతుంబళం మూడు మండలాలుగా విభజించాలని ఆయా గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

## పాడి పరిశ్రమ అభివృద్ధిలో పశు వైద్యుల పాత్ర ఎంతో ఘనమైనది -జిల్లా కలెక్టర్






**మచిలీపట్నం,( క్రై%శీ% కౌంటర్) నవంబర్ 6** పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం అభివృద్ధిలో పశు వైద్యుల పాత్ర ఎంతో ఘనమైనదని, ప్రజల జీవనోపాదులను మెరుగుపరచడంలో మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశపు మందిరంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పశువుల మిషన్ %-% శాస్త్రీయ నిర్వహణ గొర్రెలు, మేకల పెంపకం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి చిన నరసింహులు, ఆ శాఖ చేపడుతున్న వివిధ సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక దేశ స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) పెరుగుదలలో పాడి, కోళ్ల పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఇది ప్రజల జీవనోపాదులను పెంపొందించడంలో ముఖ్య భూమిక పోషిస్తుందని, ఎన్నో కుటుంబాలను పేదరికం నుంచి విముక్తి కలిగించేందుకు పశుసంవర్ధక శాఖ అధికారుల కృషి అభినందనీయమన్నారు.

జిల్లాలో పాల ఉత్పత్తులను గణనీయంగా పెంచి రైతులకు అధిక ఆదాయాన్ని పెంచే విధంగా మరింత కృషి చేయాలన్నారు. ఆ దిశగా పశుపోషకులను ప్రోత్సహించాలని, వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పశువుల్లో ఆరోగ్య సమస్యలు సంభవించకుండా ప్రివెంటివ్ హెల్త్ కేర్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జబ్బు పడిన పశువులకు వైద్యం చేసి రక్షించడం ద్వారా రైతులకు పరోక్షంగా జీవనోపాధిని అందించిన వారవుతారని పేర్కొంటూ వైద్యులు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు. పాడి పరిశ్రమను విస్తరించుకునే ఆసక్తిగల వారిని గుర్తించి డిఆర్డిఎ పిడి దృష్టికి తీసుకురావాలని, తద్వారా అట్టివారికి ఉన్నతి, స్త్రీనిధి, పీఎంఈజీపి వంటి పథకాల ద్వారా రాయితీలతో కూడిన రుణాలను అందించి పాడి పరిశ్రమ అభివృద్ధికి చేయూతనందిస్తామన్నారు.

తుపాను సమయంలో సమర్థంగా పని చేశారు.

మొంథా తుపాను సమయంలో పశువులకు స్వల్ప నష్టం మినహాయించి పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లకుండా క్షేత్రస్థాయిలో ఉండి సమర్థంగా పని చేశారని కలెక్టర్ అధికారులు, సిబ్బందిని అభినందించారు. ముఖ్యంగా సరైన సమయంలో స్పందించి నాగాయలంక మండలం పాత ఉపకాలిలంకలో గొర్రెల కాపరులు, జీవాలను రక్షించడంలో పశు వైద్యురాలు మౌనిక, శాఖ అధికారుల కృషి అభినందనీయమన్నారు.

ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు నాగభూషణం, శ్రీనివాసరావు, డిఆర్డిఎ పీడీ హరిహరనాథ్, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, మత్స శాఖాధికారి అయ్యా నాగరాజా, పశు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బిడ్డలంతా చదువుకుని ఆర్థికంగా పురోగతి సాధించాలి - జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్





**మచిలీపట్నం,( క్రైమ్ కౌంటర్) నవంబర్ 6** గిరిజన బిడ్డలంతా చదువుకుని ఆర్థికంగా పురోగతి సాధించాలని జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు గిరిజన సంక్షేమ శాఖ కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో స్థానిక ముస్తా ఖాన్ పేట దేవుని తోట వద్ద గల గిరిజన కాలనీ నందు ఆధార్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆధార్ కేంద్రానికి విచ్చేసిన డిఆర్ఓ చంద్రశేఖర రావు మాట్లాడుతూ ఆర్థిక ప్రగతికి ఆధార్ నమోదు తప్పనిసరి అని అత్యంత వెనుకబడిన యానాదులకు ఆధార్ నమోదు కు గిరిజన సంక్షేమ శాఖ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఆధార్ క్యాంపులు వినియోగించుకుని గిరిజనులు అంతా తప్పనిసరిగా ఆధార్ నమోదు కావాలని ఆధార్ నెంబర్ వచ్చిన తదుపరి సంక్షేమ కార్యక్రమాల అమలు చేపడతామని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి ముదిగొండ ఫణి ధూర్జటి మాట్లాడుతూ జిల్లాలో 9 మండలాల్లో ఆధార్ సేవలను అందజేస్తున్నామని జిల్లా వ్యాప్తంగా గిరిజనులందరూ ఆధార్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర రావు స్థానిక యానాది విద్యార్థులకు క్యారం బోర్డ్ మరియు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రతినిధులు కిరణ్ బొడ్డు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదు అధికారులుగా రెవిన్యూ శాఖ అధికారులను నియమించాలి - కలెక్టర్



**మచిలీపట్నం,( క్రైమ్ కౌంటర్) నవంబర్ 6** గురువారం ఉదయం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ రాష్ట్రంలోని జిల్లా ఎన్నికల అధికారులైన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల చట్టాలు, నియమ నిబంధనలపై ఆన్లైన్ కార్యశాలను నిర్వహించారు.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ప్రజా ప్రాతినిధ్యం చట్టం 1950, వివిధ ఆర్టికల్స్, విభాగాల వివరిస్తూ ఎన్నికల సంఘం అధికారాలు, ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ, సవరణ, ఎన్నికల అధికారులకు శిక్షణ, ఓటర్ల నమోదు కార్యక్రమం, నమోదు పత్రాలు క్లెయిముల పరిష్కారం, ఎన్నికల నిర్వహణ తదితర ఎన్నికల అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సుదీర్ఘంగా వివరించారు.

**జిల్లాలో నాలుగు నియోజకవర్గాలకు ఓటర్ల నమోదు అధికారులుగా రెవిన్యూ శాఖ అధికారులను నియమించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ ను కోరారు.**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అవనిగడ్డ, పామర్రు, పెడన, గన్నవరం నాలుగు శాసనసభ నియోజకవర్గాలకు రెవిన్యూ శాఖేతర అధికారులు డీఎస్ఓ, డిఎం పౌరసరఫరాల సంస్థ, బీసీ సంక్షేమ అధికారి, ముడా వీసీ లు ఓటర్ల నవోదు అధికారులుగా( ఈఆర్వోలు) పనిచేస్తున్నారన్నారు. ప్రస్తుతం జిల్లాలో క కావల్సినంతమంది రెవెన్యూ శాఖ డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులు పనిచేస్తున్నా రని, వారిని ఈఆర్వోలుగా నియమిస్తే ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం పటిష్టంగా, నాణ్యతగా జరుగుతుందని సీఈవోకు తెలిపారు. దీంతో సీఈఓ సానుకూలంగా స్పందిస్తూ అందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్కు సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు ఆర్డీవో స్వాతి, డిఎస్ఓ మోహన్ బాబు, బీసీ సంక్షేమ అధికారి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సినిమా




## విజయ్-రష్మికల పెళ్లి ముహూర్తం ఫిక్స్!

టాలీవుడ్ లవ్ బర్డ్స్ విజయ్ దేవరకొండ-రష్మిక మందన్నా జోడీ మరో సారి ట్రెండ్ అవుతోంది. నెట్టింట వీరి పెళ్లి వార్తలు మళ్లీ గుప్పుమంటున్నాయి. ఇటీవలే వీరిద్దరికి ఎంగేజ్‌మెంట్ అయినట్లు వార్చలొచ్చాయి. అయితే ఈ విషయంలో ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటనైతే రాలేదు. కానీ రష్మిక, విజయ్ చేతులకు ఎంగేజ్మెంట్ రింగ్స్ ఉన్నాయని, త్వరలోనే పెళ్లిపీటలెక్కనున్నారని తెగ సంతోషపడిపోతున్నారు. ఇప్పుడు ఏకంగా వీరి పెళ్లి మూహూర్తంపై చర్చ మొదలైంది. విజయ్-రష్మికల పెళ్లి ఎప్పుడు? ఎక్కడ? అని తెగ చర్చ జరుగుతోంది. అలాగే సింపుల్ గా పెళ్లి చేసుకుంటారా? లేదా డెస్టినేషన్ వెడ్డింగా? అని సోషల్ మీడియాలో తెగ చర్చ నడుస్తోంది. కొందరైతే ఏకంగా పెళ్లి ముహూర్తం, వేదిక కూడా ఫిక్స్ చేశారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఈ జంట ఒక్కటి కానున్నారని సోషల్ మీడియాలో ఒక పోస్ట్ వైరలవుతోంది. 26వ తేదీన విజయ్-రష్మికల పెళ్లి ముహూర్తం ఫిక్స్ చేశారని ఇందులో ఉంది. అలాగే రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని కోట ఈ గ్రాండ్ వెడ్డింగ్‌కు వేదిక కానుందని ఒక వార్త హల్ చల్ చేస్తోంది. మరి ఇందులో ఎంత నిజముందో తెలియదు కానీ ఇప్పుడీ వార్త నెట్టింట తెగ వైరలవుతోంది.

కాగా ఇటీవల ఓ టాక్ షోకు హాజరైన రష్మిక మందన్నా తన చేతికి ఉన్న ఉంగరాల గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. తన చేతికి ఉన్న రింగ్స్ లో ఒకటి చాలా స్పెషల్ అని చెప్పింది. ఈ విషయంలో జనాలు ఏమనుకున్నా తనకు సంతోషమేనంది. తద్వారా విజయ్ తో తనకు నిశ్చితార్థం జరిగినట్లు చెప్పకనే చెప్పింది. ఇక సినిమాల విషయానికి వస్తే.. ఇటీవలే థామ సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చింది రష్మిక. హారర్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా వంద కోట్లకు పైగానే కలెక్షన్లు రాబట్టింది. ఇక త్వరలోనే ది గర్ల్ ఫ్రెండ్ అనే మరో కొత్త సినిమాతో ఆడియెన్స్ ముందుకు రానుంది. రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన ఈ సినిమా నవంబర్ 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో దసరా ఫేమ్ దీక్షిత్ శెట్టి హీరోగా నటిస్తున్నాడు.







## చిన్న వయసులోనే జుట్టు తెల్లబడుతుందా?..

నేటి ఆధునిక యుగంలో, చాలా మంది చిన్న వయసులోనే జుట్టు తెల్లబడటం అనే సమస్యను ఎదుర్కొంటున్నారు. ఒకప్పుడు, తెల్ల జుట్టు వృద్ధులకు మాత్రమే వస్తుందని చెప్పేవారు . కానీ ఇప్పుడు ఇది 18 నుండి 20 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులలో ఎక్కువగా కనిపిస్తుంది. జన్యుశాస్త్రం మాత్రమే కాకుండా, కొన్ని ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాల లోపం కూడా ఈ సమస్యలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా, జీవనశైలి , ఆహారం, మానసిక ఒత్తిడి వంటి అంశాలు కూడా ఈ సమస్యకు దోహదం చేస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.విటమిన్లు, తెల్ల జుట్టు మధ్య సంబంధం ఏమిటి?

జుట్టు రంగు అనేది మెలనిన్ అనే వర్ణద్రవ్యంపై ఆదారపడి ఉంటుంది. ఈ వర్ణద్రవ్యం శరీరంలోని మెలనోసైట్ కణాల ద్వారా ఉత్పత్తి అవుతుంది. ఈ కణాలకు తగినంత పోషకాహారం అందనప్పుడు లేదా వాటి పనితీరు బలహీనపడినప్పుడు, మెలనిన్ ఉత్పత్తి తగ్గుతుంది. దీనివల్ల జుట్టు సహజంగానే దాని రంగును కోల్పోయి తెల్లగా కనిపిస్తుంది. కొన్ని విటమిన్ల లోపం వల్ల జుట్టు అకాల బూడిద రంగులోకి మారుతుంది.

విటమిన్ బి12 లోపం

జుట్టు తెల్లబడడానికి విటమిన్ బి12 లోపం కూడా ప్రధాన కారణమని తెలుస్తోంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, జుట్టు కుదుళ్లకు ఆక్సిజన్ రవాణాకు సహాయపడుతుంది. మన శరీరంలో ఈ విటమిన్ శాతం తక్కువగా ఉన్నప్పుడు, జుట్టు కుదుళ్లకు తగినంత పోషకాహారం అందదు, అలాగే మెలనిన్ ఉత్పత్తి ప్రక్రియ నెమ్మదిస్తుంది. వైద్యుల అభిప్రాయం ప్రకారం, విటమిన్ బి12 లోపం శాఖాహారులలో ఎక్కువగా కనిపిస్తుంది. ఎందుకంటే ఈ విటమిన్ ఎక్కువగా జంతు ఉత్పత్తులలో లభిస్తుంది. శాఖహారులు ఈ లోపాన్ని అధిగమించడానికి, గుడ్లు, పాలు, పుట్టగొడుగులు వంటి ఆహారాన్ని తీసుకోవాల్సి ఉంటుంది.

విటమిన్ డి లోపం

విటమిన్ డి ఎముకలకు మాత్రమే కాకుండా జుట్టు ఆరోగ్యానికి కూడా చాలా అవసరం. దీని లోపం జుట్టు కుదుళ్లను బలహీనపరుస్తుంది. మెలనిన్‌ను ప్రభావితం చేస్తుంది. ప్రస్తుత జనరేషన్ యువత ఎక్కువగా ఇంట్లోనే గడపడం కారణంగా వారికి సూర్యరశ్మి తగలదు. దీని కారణంగా వారు విటమిన్ డిని ఎక్కువగా పొందలేరు. ఒక అధ్యయనం ప్రకారం, విటమిన్ డి స్థాయిలు తక్కువగా ఉన్న పిల్లలలో జుట్టు అకాల బూడిద రంగులోకి మారే అవకాశం ఉంది. ఈ లోపాన్ని ఎదుర్కోవడానికి, ప్రతిరోజూ 15 నుండి 20 నిమిషాలు ఎండలో గడపడం ముఖ్యం. కొవ్వు చేపలు, పాల ఉత్పత్తులు, పుట్టగొడుగులు, తృణధాన్యాలు తినడం వల్ల కూడా ఈ సమస్యకు చెక్‌పెట్టవచ్చు.


దీన్ని ఎలా నివారించాలి?

తెల్ల జుట్టును నివారించడానికి, పాలు, పెరుగు, గుడ్లు, ఆకుకూరలు, గింజలు వంటి సమతుల్య ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం.

అవసరమైతే, మీ వైద్యుడు సూచించిన విధంగా మీరు విటమిన్ సప్లిమెంట్లను కూడా తీసుకోవచ్చు.

మీ సహజ విటమిన్ డి అవసరాలను తీర్చడానికి ఎండలో కొంత సమయం గడపడానికి ప్రయత్నించండి.

ధూమపానం, ఒత్తిడిని నివారించడానికి ప్రయత్నించండి ఎందుకంటే ఇవి మెలనిన్‌ను కూడా ప్రభావితం చేస్తాయి, దీనివల్ల జుట్టు బూడిద రంగులోకి మారుతుంది.



## రాత్రి పడుకునే ముందు బొప్పాయి తింటే ఊహించని అద్భుతాలు..

కొంతమంది ఉదయం, మరికొందరు సాయంత్రం పండ్లు తీసుకోవడానికి ఇష్టపడతారు. అయితే పడుకునే ముందు మీ ఆహారంలో బొప్పాయిని చేర్చుకోవడం వలన మీ శరీరానికి అనేక అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ పుష్కలంగా ఉండే బొప్పాయిని రాత్రిపూట తినడం వలన ఆరోగ్యంపై కలిగే ప్రభావాలు ఇక్కడ వివరంగా ఉన్నాయి.

మెరుగైన జీర్ణక్రియకు సహాయం

బొప్పాయిలో పపైన్ అనే శక్తివంతమైన ఎంజైమ్ ఉంటుంది, ఇది ఆహారంలోని ప్రొటీన్లను విచ్ఛిన్నం చేసి, జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. రాత్రి భోజనం తర్వాత బొప్పాయి తినడం వలన జీర్ణ ప్రక్రియ సాఫీగా జరిగి, మీరు కడుపులో గ్యాస్, అసిడిటీ లేదా మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. పపైన్, జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

బరువు తగ్గడం

మీరు బరువు తగ్గాలనుకుంటే, రాత్రిపూట బొప్పాయిని ఆహారంలో చేర్చుకోవడం ఒక తెలివైన ఎంపిక. ఇందులో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది చాలా సేపు కడుపు నిండుగా ఉంచుతుంది. దీనివలన రాత్రి ఆలస్యంగా లేదా నిద్రకు ముందు అనారోగ్యకరమైన చిరుతిండి తినాలనే కోరిక తగ్గుతుంది. బొప్పాయి మీ శరీర జీవక్రియను వేగవంతం చేయడానికి సహాయపడుతుంది. ఇది కొవ్వును కరిగించడానికి తోడ్పడుతుంది.

## దీప్తి శర్మ, మెగ్ లానింగ్‌కు షాక్

మహిళల ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌కు సంబంధించిన రిటెన్షన్ లిస్ట్ విడుదలైంది. నవంబర్ 6, గురువారం రిటెన్షన్ గడువు ముగియడంతో అన్ని ఫ్రాంఛైజీలు తాము అట్టిపెట్టుకున్న, విడుదల చేసిన ఆటగాళ్ల వివరాలను ప్రకటించాయి. ఈసారి రిటెన్షన్స్‌లో కొన్ని సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా ఇటీవలి మహిళల ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్?గా నిలిచిన దీప్తి శర్మతో పాటు, ఢిల్లీ క్యాపిటల్స్ మాజీ కెప్టెన్ మెగ్ లానింగ్ను కూడా వారి వారి జట్లు విడుదల చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. డబ్ల్యూపీఎల్ 2026 మెగా వేలం ఈ నెలాఖరు (నవంబర్ 27)లో జరగనుంది. ఈ సందర్భంగా ఏ జట్టు ఎంత మందిని రిటైన్ చేసుకుంది, విడుదలైన స్టార్ ప్లేయర్‌ల వివరాలు చూద్దాం.

మహిళల ప్రీమియర్ లీగ్ 2026 కోసం రిటెన్షన్ గడువు ముగిసింది. ఈసారి గరిష్టంగా ఐదుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకునే అవకాశం ఉన్నప్పటికీ, ఫ్రాంఛైజీలు కొన్ని అనూహ్య నిర్ణయాలు తీసుకున్నాయి. ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్?గా నిలిచిన దీప్తి శర్మతో పాటు, సౌతాఫ్రికాను ఫైనల్ వరకు తీసుకెళ్లిన లారా వోల్వార్ట్, ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఫైనల్‌కు చేర్చిన కెప్టెన్ మెగ్ లానింగ్?లను వారి జట్లు విడుదల చేయడం గమనార్హం.

ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు గరిష్టంగా ఐదుగురు ఆటగాళ్ల చొప్పున రిటైన్ చేసుకున్నాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నలుగురు ఆటగాళ్లను, గుజరాత్ జెయింట్స్ ఇద్దరు ఆటగాళ్లను రిటైన్ చేసుకోగా, యూపీ వారియర్స్ కేవలం ఒక్కే ఒక్క ప్లేయర్?ను మాత్రమే అట్టిపెట్టుకుంది. ఫ్రాంఛైజీలు అట్టిపెట్టుకున్న ఆటగాళ్లు, వారికి కేటాయించిన సొమ్ము వివరాలు తెలుసుకుందాం.

ముంబై ఇండియన్స్ టీమ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (రూ. 2.5 కోట్లు), హీలీ మాథ్యూస్ (రూ. 1.75 కోట్లు), నట్-సైవర్ బ్రంట్ (రూ. 3.5 కోట్లు)తో సహా ఐదుగురిని రిటైన్ చేసుకుంది. ఇక్కడ గమనించదగ్గ విషయం ఏమిటంటే, ప్రపంచకప్ అందించిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కంటే ఇంగ్లాండ్ క్రికెటర్ నట్ సైవర్-బ్రంట్‌కే ఎక్కువ ధర కేటాయించారు.

మెగ్ లానింగ్‌ను రిలీజ్ చేసిన ఢిల్లీ.. ఎనాబెల్ సదర్లాండ్, మారిజన్నె కాప్, జెమిమా రోడ్రిగ్స్, షెఫాలీ వర్మ, నిక్కీ ప్రసాద్ లను రిటైన్ చేసుకుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్మృతి మంధాన (రూ. 3.5 కోట్లు), ఎలిస్ పెర్రీ (రూ. 2 కోట్లు), రిచా ఘోష్, శ్రేయాంక పాటిల్ లను అట్టిపెట్టుకుంది.

ఈ మెగా వేలం ప్రక్రియ నవంబర్ 27, 2025న నిర్వహించనున్నట్లు సమాచారం. జట్లకు ఆర్టీఎం కార్డుల విషయంలో పెద్ద తేడాలు ఉన్నాయి. ఆర్టీఎం కార్డులు ఏ జట్టుకు అందుబాటులో లేవు. గతంలో ఉన్న నియమం ప్రకారం.. యూపీ వారియర్స్ 4 ఆర్టీఎం కార్డులతో, గుజరాత్ జెయింట్స్ 3 ఆర్టీఎం కార్డులతో, ఆర్‌సీబీ 1 ఆర్టీఎం కార్డుతో వేలంలోకి దిగనున్నాయి. ఎంఐ, డీసీలకు మాత్రం ఎలాంటి ఆర్టీఎం కార్డులు అందుబాటులో లేవు. డబ్ల్యూపీఎల్ చరిత్రలో మొదటిసారి ముంబై ఇండియన్స్, రెండోసారి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, మూడోసారి (2025) మళ్లీ ముంబై ఇండియన్స్ టైటిల్ గెలిచాయి.



## 11 డాట్ బాల్స్, 117 స్ట్రైక్ రేట్..

టీమిండియా యంగ్ టాలెంటెడ్ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్నాడు. ముఖ్యంగా వైట్‌బాల్ క్రికెట్‌లో ఈ స్టార్ బ్యాటర్ నిలకడగా విఫలమవుతున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలోనూ గిల్ పేలవ ప్రదర్శన కొనసాగింది. నాల్గవ టీ20 మ్యాచ్‌లో గిల్ జట్టు తరఫున అత్యధిక పరుగులు (46) చేసినా, తన స్లో బ్యాటింగ్ కారణంగా విమర్శల పాలవుతున్నాడు. వరుసగా 14 ఇన్నింగ్స్‌లలో 50 పరుగుల మార్కును చేరుకోలేకపోయిన గిల్‌పై, టీ20 ఫార్మాట్‌లో అతని స్థానంపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.టాలెంటెడ్ బ్యాటర్ అయినప్పటికీ శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం పేలవమైన ఫామ్‌తో పోరాడుతున్నాడు. ముఖ్యంగా లిమిటెడ్ ఓవర్ల ఫార్మాట్‌లో అతని నిలకడ లోపించింది. ఆస్ట్రేలియా సిరీస్‌లో గిల్ వరుసగా ఏడోసారి హాఫ్ సెంచరీ చేయడంలో విఫలమయ్యాడు. గత కొన్ని టోర్నమెంట్‌లను పరిగణనలోకి తీసుకుంటే, అతను మొత్తం 14 ఇన్నింగ్స్‌లలో 50 పరుగుల మార్కును అందుకోలేకపోయాడు. ఆస్ట్రేలియాపై నాల్గవ టీ20 మ్యాచ్‌లో గిల్ చేసిన బ్యాటింగ్ ప్రదర్శన, జట్టు ఓటమికి కారణమైందంటూ విమర్శలకు దారితీసింది.

నాల్గవ టీ20లో శుభ్‌మన్ గిల్ 46 పరుగులు చేసి జట్టు తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అయితే, అతని ఇన్నింగ్స్ వేగంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. గిల్ తన 46 పరుగులు చేయడానికి 39 బంతులు తీసుకున్నాడు. అతని స్ట్రైక్ రేట్ కేవలం 117.95 మాత్రమే. టీ20 క్రికెట్‌లో ఇది చాలా నెమ్మదైన ఇన్నింగ్స్‌గా పరిగణిస్తారు. గిల్ ఏకంగా 11 డాట్ బాల్స్ ఆడాడు. అంటే, దాదాపు రెండు ఓవర్ల పాటు అతను ఒక్క పరుగు కూడా చేయలేదు. దీని కారణంగా సహచర ఆటగాళ్లపై, జట్టు మొత్తం స్కోరుపై ఒత్తిడి పెరిగింది.శుభ్‌మన్ గిల్ నిలకడగా విఫలమవుతుండటంతో, టీ20 అంతర్జాతీయ జట్టులో అతని స్థానంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. టీమిండియా గిల్‌ను వైస్ కెప్టెన్‌గా చేసి ఓపెనింగ్ స్థానాన్ని కల్పించింది. అయితే, గతంలో అతని స్థానంలో ఆడిన సంజు సామ్సన్ అద్భుత ప్రదర్శన చేశాడు. అలాగే యంగ్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ టీ20ల్లో 160కి పైగా స్ట్రైక్ రేట్‌తో మెరిసినా, ప్రస్తుతం జట్టులో స్థానం దక్కించుకోలేకపోతున్నాడు.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .H NO : 21-119, WEST IBRAHIMPATNAM, KRISHNA, ANDHRA PRADESH - 521456.. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.